# లవ్ ఇన్స్యూరెన్స్ కార్పోరేషన్

-జి.మేరీ కృపాబాయి

స్కూటీమీద వేగంగా వెడుతున్న ప్రియంవద దృష్టి రోడ్డు ప్రక్కగా వున్న అందమైన బిల్డింగ్ ముందు ఆకర్షణీయంగా ఉన్న బోర్డుపై పడింది. మరోసారి ఆ బోర్డుపై ఉన్న అక్షరాలను చదివింది ప్రియంవద.

'లవ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్' అనే ఆకర్షణీయమైన బోర్డు అది. మరో పదిసార్లు ఆ బోర్డుపైన అక్షరాలను చదివింది ప్రియంవద. ఆ కార్యాలయం దేనికి సంబంధించినదో ప్రియంవదకు అర్థంకాలేదు.

ఈ కంపెనీ పేరు చాలా విచిత్రంగా ఉంది. అసలు ఈ కార్పోరేషన్‌లో ఏం పని చేస్తారో, ఏమిటో? వివరాలు తెలుసుకుంటే బావుంటుంది అనుకుంటూ రోడ్డు ప్రక్కగా స్కూటీ పార్కు చేసి వడివడిగా లవ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ కార్యాలయం లోనికి వెళ్లింది ప్రియంవద.

మొదటి సీట్లో కూర్చున్న క్లర్క్‌వద్దకు వెళ్లింది ప్రియంవద.

"సార్! లవ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ అంటే ఇన్సూరెన్స్ దేనికి చేస్తారు?" అడిగింది ప్రియంవద.

"మేడమ్! ఇన్సూరెన్స్ దేనికి? అనే ప్రశ్నకు సమాధానం ఆ పేరులోనే వుంది కదా?" అన్నాడు క్లర్క్.

"లవ్ ఇన్సూరెన్స్ అంటే..." అంటూ ఆగింది ప్రియంవద.

"ప్రేమకు ఇన్సూరెన్స్" అన్నాడు క్లర్క్.

"అంటే కాస్త వివరంగా చెప్పండి" అంది ప్రియంవద.

"అంటే ఏముంది? మీరు ఎవరినైనాప్రేమించారనుకోండి. మీ ప్రేమకు ఇన్సూరెన్స్ చేయవచ్చు. ప్రీమియం సంవత్సరానికి పదివేలు. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలి. ఈలోపుగా మీరు ప్రేమిస్తున్న వ్యక్తితో మీకు పెళ్లి జరిగిపోతే ఇక ప్రీమియం చెల్లించనవసరంలేదు. ఒకవేళ మీ ప్రేమ విఫలమైతే మా ఇన్సూరెన్స్ కంపెనీదే పూచీ అంతా" అన్నాడు క్లర్క్.

"అంటే ప్రేమ విఫలమైతే మీరు నష్టపరిహారంగా ఎంత చెల్లిస్తారు?" మరింత అమాయకంగా అడిగింది ప్రియంవద.

"మేడమ్! మీరు అక్కడే పొరబడుతున్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్‌లా, జనరల్ ఇన్సూరెన్స్‌లా మేము నష్టపరిహారం చెల్లించము" అన్నాడు క్లర్క్ చిద్విలాసంగా నవ్వుతూ.

"మరి?" ఆశ్చర్యంగా అంది ప్రియంవద.

"ప్రేమించిన వ్యక్తికి ప్రత్యామ్నాయంగా మరొకరు ఉండరుకదా. నష్టపరిహారంగా కొంత డబ్బు చెల్లించినంత మాత్రాన మీ మనసులో ముద్రించుకుపోయిన అతగాడి రూపం చెరిగిపోదు కాబట్టి, అది మంచి పద్ధతి కూడా కాదు కాబట్టి మీరు ప్రేమించిన వ్యక్తితో మీ పెళ్లి జరిగేటట్లు చూస్తాము. ఆ వ్యక్తి మిమ్మల్ని పెళ్లి చేసుకునేటట్లు అంగీకరింపజేస్తాము. అదే మా కంపెనీ ప్రత్యేకత" అన్నాడు క్లర్క్.

"అదెలా సాధ్యమవుతుంది?" అర్థం కానట్టుగా అడిగింది ప్రియంవద.

"అది మా కస్టమర్‌లకు తెలుస్తుంది. ఇప్పుడు చెబితే మీకు అర్థంకాదు" అన్నాడు క్లర్క్.

వెంటనే ప్రియంవదకు బుచ్చిబాబు గుర్తుకువచ్చాడు.

తనను ప్రేమించానంటూ గత నెలరోజులుగా బుచ్చిబాబు వెంటబడుతున్నాడు. బుచ్చిబాబు కోటీశ్వరుడి ఒక్కగానొక్క కొడుకు. తను సాధారణ స్త్రీ.

అందువలన తను అతని ప్రేమకు స్పందించలేదు. రెస్పాన్స్ కూడా ఇవ్వలేదు. పేదవాడి ప్రేమ ప్రాణానికే చేటు అని తన సిద్ధాంతం. కానీ నేటితో తన అభిప్రాయం మారింది.

'పేదవాడి ప్రేమకు ఇన్సూరెన్స్ కంపెనీ తోడు' ఉంటుంది కాబట్టి తను తెలివిగా ఆ బుచ్చిబాబును ప్రేమించాలి. ఈరోజే తను బుచ్చిబాబుతో తనూ ప్రేమిస్తున్నట్లు చెప్పాలి' ఆనందంగా అనుకుంది ప్రియంవద.

"మేడమ్! ఏమిటి ఆలోచిస్తున్నారు?"

"సార్! మీ కంపెనీకి నేను లవ్ ఇన్సూరెన్స్ కడతాను. పదివేలు ప్రీమియం ఒక గంటలో తెచ్చి ఇస్తాను" దృఢ నిశ్చయంతో అంది ప్రియంవద.

"ఓకే మేడమ్! అందుకుగాను మీరు ఒక అప్లికేషన్ పూర్తి చేయాలి" అన్నాడు క్లర్క్.

"ఇవ్వండి" అంది ప్రియంవద.

"అప్లికేషన్ రేటు వంద రూపాయలు" అన్నాడు క్లర్క్.

హేండ్‌బ్యాగ్‌లోంచి వంద రూపాయలు తీసి అతనికిచ్చింది ప్రియంవద.

అతను గ్రీన్‌కలర్‌లో వున్న అప్లికేషన్ ఫాం ఒకటి తీసి ఆమె ముందుంచాడు.

"నేను ఉద్యోగాలకోసం ఎన్నో అప్లికేషన్స్ పెట్టాను. కానీ ఈ అప్లికేషన్ వేరుగా ఉంది. పూర్తి చేయడంలో కాస్త సహాయం చేయండి" అంది ప్రియంవద.

"అలాగే మేడమ్. ఇక్కడ మీ పేరు వ్రాయండి"

"ప్రియంవద" అని వ్రాసింది ప్రియంవద.

"ఇక్కడ మీ వయస్సు వ్రాయండి"

వ్రాసింది ప్రియంవద.

"ఇక్కడ మీరు ప్రేమిస్తున్న వ్యక్తి పేరు వ్రాయండి"

'బుచ్చిబాబు' అని వ్రాసింది.

"ఇక్కడ అతని వయసు వేయండి"

సుమారుగా వేసింది ప్రియంవద.

"ఇక్కడ అతని పూర్తి అడ్రస్ వ్రాయండి"

వ్రాసింది ప్రియంవద.

మిగిలిన వివరాలు ఆమెతో పూర్తి చేయించాడు క్లర్క్.

"ఇక్కడ మీ సంతకం చేయండి" అన్నాడు.

సంతకం చేసింది ప్రియంవద.

"ఓకే మేడమ్! మీరు ప్రీమియం పదివేలు ఇచ్చేస్తే మీరు లవ్ ఇన్సూరెన్స్ చేసినట్లే" అన్నాడు క్లర్క్. వెంటనే ప్రియంవద ఇంటికి వెళ్లి పదివేలు తెచ్చి అతనికి ఇచ్చింది.

***

అదేరోజు సాయంత్రం బుచ్చిబాబును కలిసి

తన అంగీకారం తెలిపింది ప్రియంవద. ఆమె నిర్ణయానికి బుచ్చిబాబు పరమానందభరితుడయ్యాడు.

"ప్రియా! నువ్వు ఇంత త్వరగా నన్ను కరుణిస్తావనుకోలేదు'' అంటూ తన మనసును ప్రియంవద ముందు గుమ్మరించాడు బుచ్చిబాబు.

ప్రియంవద, బుచ్చిబాబుల ప్రణయం మూడుపార్కులు, ఆరు సినిమాలుగా వర్ధిల్లింది. ప్రియంవద, బుచ్చిబాబు తిరగని పార్కులు ఆ పట్టణంలోలేవు. వారు చూడని సినిమాలు ఆ నగరంలో కానరావు.

★★★

కాలచక్రంలో పదకొండు నెలలు గడిచాయి. ఆ రోజు ఆదివారం.



ప్రియంవద పార్కులో బుచ్చిబాబు కోసం ఎదురు చూస్తోంది. బుచ్చిబాబు గంట ఆలస్యంగా వచ్చి ప్రియంవద ముందు కూలబడ్డాడు.

"ఏమైంది బుచ్చిబాబూ?" అంది ప్రియంవద.

"ప్రియా! మన పెళ్లికి మా పేరెంట్స్ అంగీకరించలేదు. వారిని బాధపెట్టడం నాకు కూడా ఇష్టం లేదు. ఇక నీ దారి నువ్వు చూసుకో" అంటూ ప్రియంవదను తిరస్కరించాడు బుచ్చిబాబు.

★★★


"సార్! నా ప్రేమ విఫలమైంది. బుచ్చిబాబు నన్ను తిరస్కరించాడు" అంది ప్రియంవద లవ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ క్లర్క్‌తో.

"ఓకే మేడమ్! మీరు లవ్ ఇన్సూరెన్స్ కట్టారు కాబట్టి వారంరోజుల్లో మీ సమస్య పరిష్కరిస్తాము. వచ్చే ఆదివారం ఇదే సమయానికి ఇక్కడికి రండి" అన్నాడు క్లర్కు.



## సు'మధు'ర 'మాసం'

సుమంత్ కొత్త చిత్రం 'మధుమాసం' అందరి ప్రశంసలందుకుంది. అందాలభామ స్నేహ అందానికి తోడు పార్వతి మెల్టన్ అందం కూడా అందర్నీ ఆకట్టుకుంది. చిత్రం పేరుకి తగ్గట్టుగా ఈ చిత్రంలో హీరోయిన్స్ కూడా తమ పాత్రలకి న్యాయం చేశారని సినీపండితుల ఉవాచ. ఇలాంటి చిత్రాలు ప్రతి మాఘమాసంలో రావాలని అంతా కోరుకుంటున్నారు.




"థాంక్యూ" అంటూ అక్కడి నుండి నిష్క్రమించింది ప్రియంవద.

★★★

ఆదివారం రానే వచ్చింది.

ప్రియంవద లవ్ ఇన్సూరెన్స్ కంపెనీకి వెళ్లింది.

అప్పటికే అక్కడ బుచ్చిబాబు కూర్చుని ఉన్నాడు. ప్రియంవదని అతనికి కాస్త దూరంగా కూర్చోమని కుర్చీ వేసాడు అటెండర్.

ఏం జరుగుతుందోనని ఆందోళనగా చూస్తోంది ప్రియంవద.

ఇంతలో వైట్ కాలర్ సూట్‌లో హుందాగా ఉన్న ఒక వ్యక్తి అక్కడకు వచ్చాడు.

అతని చేతిలో అందమైన బ్యాగ్ ఉంది. బుచ్చిబాబు ఎదురుగా ఉన్న కుర్చీలో అతడు కూర్చున్నాడు. చేతిలోని బ్యాగ్ అక్కడే ఉన్న టేబుల్‌పై పెట్టాడు.

"బుచ్చిబాబు అంటే నువ్వేనా?" అడిగాడు అతను.

"అవును. మీరెవరు?" అన్నాడు బుచ్చిబాబు.

"నేను ఈ కంపెనీ మేనేజర్‌ని. నీ అడ్రస్ దొరకడం చాలా కష్టమైంది" అన్నాడు మేనేజర్ ముకుందం.

మౌనం వహించాడు బుచ్చిబాబు.

"చూడు బుచ్చిబాబూ! నువ్వు ప్రియంవదని ప్రేమించి మోసం చేసావు కదూ?" అన్నాడు ముకుందం.

"లేదు. ఆమె ఎవరో నాకు తెలీదు" అన్నాడు బుచ్చిబాబు.

వెంటనే ముకుందం తన బ్యాగ్ ఓపెన్‌చేసి ఒక ఆల్బమ్ తీసి బుచ్చిబాబు చేతికిచ్చాడు.

బుచ్చిబాబు ఆ ఆల్బమ్ తీసుకుని ఫోటోలను పరిశీలించసాగాడు.

"ఆ ఆల్బమ్‌లో నువ్వు ప్రియంవదతో కలసి పార్కులకు, సినిమాలకు, హోటళ్లకు వెళ్లిన దృశ్యాలున్నాయి. మొత్తం వంద ఫోటోలలో నీ ప్రేమ కలాపాలను బంధించాము. ఆ ఫోటోలు రహస్యంగా తీసాము" అన్నాడు ముకుందం.

బుచ్చిబాబు గతుక్కుమన్నాడు.

వెంటనే ముకుందం బ్యాగ్‌లో నుండి ఒక సిడిని తీసి అతని చేతిలో ఉంచాడు.

"ఏమిటిది?" అన్నాడు చిరాగ్గా బుచ్చిబాబు.

"నువ్వు బీచ్‌లో ప్రియంవదతో సాగించిన ప్రణయ కలాపాలు దీనిలో బంధించాము" అన్నాడు ముకుందం.

బుచ్చిబాబుకు చెమటలు పట్టాయి.

ఆ తరువాత ముకుందం చిన్న టేప్‌రికార్డర్ ఆన్ చేసాడు.

"ప్రియా! నిన్ను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. నిన్ను తప్పకుండా పెళ్లి చేసుకుంటాను" అన్న బుచ్చిబాబు మాటలు ఆ టేప్ రికార్డర్‌లో రికార్డు చేయబడి ఉన్నాయి.

భయంతో వణికిపోయాడు బుచ్చిబాబు.

"చూడు బుచ్చిబాబూ! నువ్వు ప్రియంవదను పెళ్లి చేసుకోవడానికి అంగీకరించకపోతే ఈ సాక్ష్యాలన్నిటినీ కోర్టులో ప్రవేశపెట్టి నీ భరతం పడతాము. ఇంటింటికీ వెళ్లి నీ నిర్వాకం బట్టబయలు చేస్తాం. నీ పరువు తీస్తాం. మా లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ తడాఖా చూపిస్తాం, ఖబడ్దార్" అన్నాడు ముకుందం.

"సారీ సార్! నన్ను క్షమించండి. నేను ప్రియంవదని పెళ్లి చేసుకుంటాను. మీరు నాపై ఎటువంటి చర్యా తీసుకోకండి ప్లీజ్" అంటూ ప్రాధేయపడ్డాడు బుచ్చిబాబు.

ప్రియంవద ఆనందం ఆకాశాన్నంటింది.

★